
కామారెడ్డిగూడెంలో వృద్ధుడికి ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి భవాని

## పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

త్రిపురారం, నవంబర్ 20: నిత్యం ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని అన్నారు. సోమవారం మండలంలోని కామారెడ్డిగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని అన్నారు. సీఎం కేసీఆర్ సహాయ, సహకారా లతో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందని తెలిపారు. అన్ని కులాల వారికి ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటుచేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఎన్నికలు రాగానే ప్రజలను మోసం చేయడానికి మాయ మాటలతో వస్తున్నారని, జాగ్రత్త అని హెచ్చరించారు. నియోజకవర్గంలో భగత్ 24గంటలు అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. నోముల భవానికి మహిళలు అడుగడుగునా మంగళహారతులు ఇస్తూ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి, నిడమనూరు వ్యవసాయ కమిటీ డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు, మహిళా అధ్యక్ష, కార్యదర్శులు ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ తదితరులు పాల్గొన్నారు.


కొప్పోలులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ

## బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

- బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ

గుర్రంపోడు, నవంబర్ 20: బీఆర్‌ఎస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు నోముల ఝాన్సీ స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని కొప్పోలులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. వివిధ పార్టీల నాయకులు సైతం బీఆర్‌ఎస్‌లోకి చేరడం సంతోషంగా ఉందన్నారు. సంతోషంగా ఉందన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే నోముల భగత్‌ను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకన్నయాదవ్, నాయకులు సంగం ప్రవీణ్ కుమార్‌యాదవ్, దైద శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఆగయ్య, ఐతగోని కృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం ముమ్మర ప్రచారం


త్రిపురారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

త్రిపురారం, నవంబర్ 20: నాగార్జునసాగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌ను గెలిపించాలంటూ బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం మండలంలోని 267వ బూత్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి భగత్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల యాదయ్య, బైరం కృష్ణయ, అవిరెండ్ల సైదులు, బాతుకు నాగయ్య, రఫి, సయ్యద్, వెంకటేశ్వర్లు, మహేష్, శోభన్‌బాబు, గణేష్, దస్తగిరి, రఫి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లు

- కాంగ్రెస్, బీజేపీకి బాస్‌లు ఢిల్లీ గులాములు
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్


పెద్దగూడెం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

పెద్దవూర, నవంబర్ 20: బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే బాస్‌లు అని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని తెప్పలమడుగు, లింగంపల్లి, పెద్దగూడెం, చిన్నగూడెం, శిర్సనగండ్ల, తమ్మడపల్లి, కొత్తలూరు, బసిరెడ్డిపల్లి, వెల్మగూడెం, గర్నెకుంట, బట్టుగూడెం, పిన్నవూర, సంగరం, ముసలమ్మచెట్టు, చింతపల్లిగేటు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీకి మాత్రం బాస్‌లు ఢిల్లీలో గులాములు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి ప్రారంభమైందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. కేసీఆర్ మూడో సారి సీఎం కాగానే నియోజకవర్గంలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జానారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఆరోపించారు.

### ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలి

ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. గత ప్రభుత్వాలు ఏ ఒక్క వర్గం వారి అభివృద్ధిని ఆలోచించలేదని తెలిపారు. అన్నివర్గాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ గతంలో ప్రజల సంక్షేమం గురించి ఎందుకు పట్టించుకోలేదో ఆత్మ విమర్శ చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జటవత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి, మైనార్టీ నియెజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్బాస్, బీఆర్‌ఎస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ బషీర్,కర్ణ బ్రహ్మారెడ్డి, మాల్లారెడ్డి, నల్లమెట్టి కృష్ణయ్య, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


### రెండున్నరేండ్లలోనే అభివృద్ధి

హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రెండున్నరేండ్లలోనే అభివృద్ధి జరిగిందని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం అనుముల మండలం పాలెం, మార్లగడ్డగూడెంకి చెందిన 50, పెద్దవూర మండలం పర్వేదుల, గర్నేకుంటకి చెందిన 40 కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెలే భగత్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం అంటే ప్రజలు కరెంట్ కష్టాలను కొనితెచ్చుకోవడమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, జటవత్ రవినాయక్, రాష్ట్ర కార్యదర్శి షేక్ బషీర్, యూత్ అధ్యక్షుడు కాట్నం నాగరాజు, ఉప సర్పంచ్ పగిళ్ల వెంకన్న, మండల కోశాధికారి గౌరు సాయి, యూత్ అధ్యక్షుడు మెండే సైదులు, షేక్ అబ్బాస్, నడ్డి సత్యం తదితరులున్నారు.

### వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

గుర్రంపోడు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 25కుటుంబాలు మండల ఉపాధ్యక్షుడు వెలుగు రవి, మండల యూత్ అధ్యక్షుడు కుప్ప పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భగత్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్ బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో గౌడ సంఘం గుర్రంపోడు గ్రామ అధ్యక్షుడు రావుల అంజయ్య, వనమాల మహేందర్,శంకర్, చెవిటి లింగయ్య, ఆలేటి యాదగిరి, కడమంచి మహేష్, తగుళ్ల మహేష్, తగుళ్ల రమేష్, బాషం యాదగిరి, చిత్రం ఉమేష్, చంటి, మహేష్, యాదయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల యాదయ్య, మేకల వెంకట్‌రెడ్డి,షేక్ అమీర్, మేడి లింగయ్య, షేక్‌సయ్యాద్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూరలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు


గుర్రంపోడులో గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

## పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

త్రిపురారం, నవంబర్ 20: మండలంలోని పోస్టల్ బ్యాలెట్‌కు నమోదు చేసుకున్న వారందరి గృహాలకు వెళ్లి అధికారులు, పోలీసులు పకడ్బందీగా వృద్ధులు, దివ్యాంగుల నుంచి ఓట్లను తీసుకుంటున్నారు. ఎవరిని ఆ ఇంటి వద్దకు రానీయకుండా అధికారులు చర్యలు చేపట్టారు. వారి వెంట బీఎల్‌వోలు, ఎన్నికల ప్రత్యేకాధికారులు , సిబ్బంది ఉన్నారు.


త్రిపురారంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయించుకొని వెళ్తున్న అధికారులు, సిబ్బంది

### మొదటి రోజు 24 ఓట్లు పోల్

గుర్రంపోడ్: మండలంలోని 25 పోలింగ్ స్టేషన్లలో 51 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నట్లు తహసీల్దార్ మహ్మద్ రఫిక్‌అహ్మద్ లిపారు. అందులో మొదటి రోజు 14 పోలింగ్ స్టేషన్‌లలో 24 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైనట్లు చెప్పారు. మంగళవారం 11 పోలింగ్ స్టేషన్లలో 27ఓట్లు పోల్ కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. సెక్టోరియల్ అధికారి భరత్, పీఓ, ఏపీఓ, ఆర్‌ఐ మురళీకృష్ణ ఉన్నారు.

### ఇంటికాడనే ఓటేయడం బాగుంది



ఓటేయడానికి బడికాడికి పోకుండా ఇంటి కాడనే ఓటేయడం బాగుంది. ఓటేయడానికి పోతే నాకేమో 70 ఏండ్లు. కాలు ఇరిగి నడవడమే కష్టంగా ఉంది. అక్కడ జనాల్లో నిలబడలేక ఇబ్బందయ్యేది. ఇప్పుడు ఇంటికాడికే వచ్చి అధికారులు, పోలీసులు నన్ను ఒక్కదాన్నే ఉంచి ఓటు వేయించడం, బాగుంది. ఎవరికి ఓటేయాలని ఎవరూ చెప్పట్లేరు. నాకు నచ్చిన వారికే ఓటు వేశా.

- పల్లపు వెంకమ్మ, అంజనపల్లి, త్రిపురారం